వివేకానందనగర్ డివిజన్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

కుత్బుల్లాపూర్ డివిజన్ బాపునగర్‌లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మూసాపేట జనతానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నిండు జీవితానికి రెండు చుక్కలు

- ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు
- అన్ని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో అందుబాటులో ఉంచిన వైద్య సిబ్బంది
- ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

హైదర్‌నగర్ డివిజన్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

మియాపూర్ డివిజన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, మార్చి 3: ఆరోగ్య తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు. చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు తమ ఐదేండ్లలోపు చిన్నారులకు విధిగా వేయించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి ఆదివారం ఎమ్మెల్యే గాంధీ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ఇందు కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రంగారావు భాస్కర్, హరినాథ్, చంద్ర మోహన్, ఆంజనేయులు, లక్ష్మయ్య, బాబు, వరలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❖ వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, మియాపూర్ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్, పార్టీ నేత రామకృష్ణ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 3 : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీషాబాబూ రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయిస్తే భవిష్యత్‌లో అంగవైకల్యంలేని సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సొమ్మ, మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రకాశ్, లలిత, పృథ్వీరాజ్, శ్రీను తదితరులున్నారు.

❖ ఐదేండ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి ప్రాంతంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

కుత్బుల్లాపూర్, మార్చి3: రెండు చుక్కలు.. రేపటి తరాల నిండు జీవితాలకు వెలుగులుగా మారుతాయని, 0-5 ఏండ్ల వరకు ఉండే పిల్లలకు పోలియో చుక్కలను వేయించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో వైద్యాధికారులు, ఆశవర్కర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతంగా పల్స్‌పోలియో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ బాపునగర్‌లో పల్స్‌పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఆనంద్, మాజీ డివిజన్ కార్యదర్శి కేఎం గౌరీశ్, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కిశోర్ చారి, దూదిమెట్ల కృష్ణయాదవ్, బాబు, సుబ్బారావు, కాలనీవాసులు పాల్గొన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్‌లో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మకాలనీ ఫేస్-2లో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, షాపూర్‌నగర్‌లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దూలపల్లిలో కౌన్సిలర్ డప్పు కిరణ్‌ల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

❖ బాలానగర్ : ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్ డివిజన్ల పరిధిలో పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

❖ మూసాపేట: మూసాపేట డివిజన్‌లోని జనతానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

❖ మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

❖ అల్లాపూర్ : పోలియో రహిత సమాజం కోసం పుట్టిన పసికందు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం సబీహాబేగం కోరారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధి పర్వత్‌నగర్ ప్రభుత్వం దవాఖానలో పల్స్ పోలియో కేంద్రాన్ని డాక్టర్ షాలిని తో కలిసి ప్రారంభించారు.

భౌరంపేట్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి

పోలియో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

జాగృతి కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కాలనీ అసోసియేషన్లు కాలనీల అభివృద్ధికి పాటుపడాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ అన్నారు. ఆదివారం ఆయన కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీలో కాలనీ వాసులు స్వంత నిధులతో రూ. 30లక్షలతో నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్‌ను ఆయన స్థానిక కార్పొరేటర్ హమీద్ పటేల్, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... జాగృతి కాలనీ వాసులు ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

–కొండాపూర్, మార్చి 3

మంచి ఆరోగ్యానికి వ్యాయామం అవసరం

జీడిమెట్ల విలేజ్ డెకాథ్లోన్ వద్ద హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెడలిగ్ ఇంటూ సెవెన్త్ ఇయర్ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 3 : సైక్లింగ్ దేహ దారుఢ్యాన్ని పెంచడంతోపాటు అలసటను తొలగిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఇలాంటి వ్యాయామాలు అవసరమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ డెకాథ్లోన్‌లో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెడల్లింగ్ ఇంటూ 7త్ ఇయర్ వేడుకల కార్యక్రమాన్ని వెటర్నన్ అథ్లెట్-ఎం ఎల్‌ఆర్‌ఐటీ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపతి మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, ఎల్లాగౌడ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

❖ జీడిమెట్ల డివిజన్ గాయత్రినగర్ కాలనీలో రూ.36 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి నగర్ అధ్యక్షులు సుమేర్ సింగ్, అచ్యుత్‌రావు, శర్మ, రాజు, విజయ్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు, కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు శుభకార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, మార్చి 3*

నిరుపేదల సంజీవని సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే

రూ.12.47 లక్షల చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, మార్చి 3 : నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అనారోగ్యాలను దూరం చేసే సంజీవనిలా సాయం ఉపయోగపడుతూ అండగా ఉంటుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్‌లకు చెందిన 19 మందికి సీఎం సహాయ నిధి పథకం ద్వారా అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ. 12,47,000 ఆర్థిక సాయం చెక్కులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి ఆదివారం తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి తన నిరంతర సేవల ద్వారా నిరుపేదలకు తోడ్పాటునందిస్తూ వారి అనారోగ్యాలను దూరం చేస్తున్నదన్నారు. ఈ సాయంతో కార్పొరేట్ దవాఖానలలో ఉచిత వైద్యం పొందుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులై తమ జీవనోపాధులను కొనసాగించుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. బాధితులకు సకాలంలో సాయం అందేలా సంబంధిత విభాగాలతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారావు, భాస్కర్‌రావు, రామకృష్ణ గౌడ్ , కాశీనాథ్, చంద్రమోహన్, శ్రావణి, అరవింద్, చిన్న, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో 71327 మందికి పోలియో చుక్కలు

- 134 పోలియో బూత్‌లు, మూడు మొబైల్ కేంద్రాలు
- కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో సృజన

శేరిలింగంపల్లి కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సృజన, మండల వైద్యాధికారి చంద్లర్

శేరిలింగంపల్లి, మార్చి 3: శేరిలింగంపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని పోలియో కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. మండల పరిధిలో మురికివాడలతో కలుపుకొని 74595 మంది చిన్నారులను లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగిన వైద్యాధికారులు ఆ దిశగా దాదాపు చేరువయ్యారు. శేరిలింగంపల్లి మండలంలో మొత్తం 95.6 శాతంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆదివారం మొత్తం 71327 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి మండల పరిధిలో 134బూత్‌లు అందుబాటులో ఉంచారు. బస్టాండ్లు, మెట్రో స్టేషన్ల ప్రాంతాల్లో 8 పోలియో కేంద్రాలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మురికివాడుల్లో చిన్నారులను దృష్టిలో ఉంచుకొని 3 మొబైల్ పోలియో సెంటర్లు అందుబాటులో ఉంచి పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని మొత్తం ప్రాంతాన్ని 13 రూట్‌లుగా విభజించి 13 మంది రూట్ సూపర్ వైజర్లు, ప్రతి బూత్‌లో నలుగురు వైద్య సిబ్బంది ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమంలో సేవలందించారు. ఆదివారం ఉదయం శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సృజన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చంద్లర్, మండల కమ్యూనిటీ వైద్యాధికారి స్వామిలు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా

కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మార్చి 3 : జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా పోటీ చేయడానికి మాజీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు అవకాశం కల్పించడం, తోటి కార్పొరేటర్లు సంఘీభావం ప్రకటించడం వలన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. తాను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం కోసం తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

మహిళలు చైతన్యవంతులవ్వాలి

నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిజాంపేట రోడ్డులోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో వైష్ణవి క్యాటరర్స్ అధినేత వైష్ణవి ప్రసాద్, ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ గురజాడ విద్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ వంగల సీతాలక్ష్మి, డాక్టర్ మాధురి, ఆధ్యాత్మిక వేత్త సన్నిధానం లక్ష్మి, సామాజిక వేత్త నడింపల్లి యమునా పాఠక్, ఆశాజ్యోతి అధ్యక్షురాలు మల్యాల రమణి, పారిశ్రామిక వేత్త రాధాకృష్ణమూర్తిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రావీణ్యత చాటుతున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శంకర్, నర్సింహారావు , సుధాకర్, కరుణాకర్, భువనేశ్వరి, కల్యాణి, జయక్ష్మి, తెన్నేటి రమణ, పీఆర్‌కే మూర్తి,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, పద్మ, రమాదేవి, విజయ్ కుమార్, జ్యోతి, లలిత, శశిధర్, పాల్గొన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

–మియాపూర్, మార్చి 3

చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

జగద్గిరిగుట్ట, మార్చి 3: వీధివర్తకులు, చిరువ్యాపారుల సమస్యల పరిష్కారానికి చొరవచూపుతానని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గుడెన్‌మెట్ ప్రాంతంలో ఆదివారం ఆయన పరిశీలన చేశారు. ఇటీవల ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు రహదారులపై ఆక్రమణలపై చర్యలు చేపడుతున్నారు. తాత్కాలిక షెడ్లు, రోడ్లపై అడ్డంకులతో తరచూ ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు జరుగుతున్నాయని చర్యలు చేపడుతున్నారు. దీంతో నియంత్రణ చర్యలు చేపట్టడతోపాటు ఉపాధిపోకుండా ప్రత్యామ్నాయం చూపాలని పలువురు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడతానని కార్పొరేటర్ వారికి వివరించారు. స్థానికనేతలు, దుకాణదారులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఆదివారం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. *– మియాపూర్, మార్చి 3*

అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల విధివిధానాలపై చర్చ

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ అధికారులతో సమావేశమైన యూఎస్ హరిబార్గ్ యూనివర్సిటీ ప్రతినిధులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 3 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో అమెరికలోని పెన్‌స్టేట్ హరిబార్గ్ యూనివర్సిటీ ప్రతినిధులు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి, పలువురు అధికారులు సమావేశమయ్యారు. రాబోయే విద్యా సంవత్సరంలో హరిబార్గ్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలలో విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివేందుకు విధివిధానాలపై ఆదివారం చర్చించారు. యూఎస్ హరిబార్గ్ యూనివర్సిటీ అధికారులు ఎల్వక్లిక్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ఓమిడ్ అన్సారి, డైరెక్ట్ స్టూడెంట్ సర్వీసెస్ టాడ్‌క్లార్‌లు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి, యూనివర్సిటీ అధికారులతో కలిసి పలు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం రాబోయే విద్యా సంవత్సరంలో అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సును రెండేండ్లు జేఎన్‌టీయూహెచ్‌లో, రెండేండ్లు యూఎస్ హరిబార్గ్ యూనివరసిటీలో.. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సును ఒక సంవత్సరం జేఎన్‌టీయూహెచ్‌లో, మరొక సంవత్సరం యూఎస్ హరిబార్గ్ యూనివర్సిటీలో విద్యార్థులు చదువుకునేలా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, డైరెక్టర్ తారా కల్యాణి, రజని, లక్ష్మణ్‌రావు, అల్మాని డైరెక్టర్ సురేశ్‌కుమార్, ఎల్లంకీ యూనివర్సిటీ చైర్మన్ సదాశివరెడ్డి, పలువురు యూఎస్ యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలతో వైద్య సేవలందించాలి

అందుబాటు ధరల్లో ఉత్తమ ప్రమాణాలతో సేవలందించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్ సూచించారు. రంగారెడ్డినగర్ డివిజన్ గుడెన్‌మెట్‌లో ఆదివారం రివైవ్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్‌ను ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్నవసతుల గురించి తెలుసుకున్నారు. సేవాభావంతో పనిచేస్తూ మంచిపేరు గడించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశేఖర్‌గౌడ్, నేతలు జయరాం, గౌరీశ్, ఆసుపత్రిప్రతినిధులు డా.సాయిబాబా, డా.రవికుమార్, స్థానిక నేతలు పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, మార్చి 3*

హైదరాబాద్ హోప్ ఫౌండేషన్ కుట్టు మిషన్లు పంపిణీ

ఉపాధి కల్పనలో భాగంగా హైదరాబాద్ హోప్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టింది. ఆదివారం చందానగర్ హుడా కాలనీలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ చేతులమీదుగా నాలుగు కుటుంబాలకు కుట్టుమిషన్లను అందజేశారు. అనంతరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని హోప్ ఫౌండేషన్ చైర్మన కొండా విజయ్ కుమార్ తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, సాయి, మహేశ్ తదితరులు ఉన్నారు. *– మాదాపూర్, మార్చి 3*

ఉచిత వైద్య శిబిరం

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ శారదా హైస్కూల్ ఆవరణలో ఆదివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో హోలిస్టిక్ దవాఖాన సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచితంగా పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. దవాఖాన వైద్యులు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సద్గురు, డాక్టర్ విశ్వనాథ్, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు. *– కొండాపూర్, మార్చి 3*

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 3 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో టమాట 9, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 40, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 50, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 50, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 19, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీరా 24, దోసకాయ 21, సొరకాయ 11, పొట్లకాయ(1) 18, కందగడ్డ 23, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చింతకాయ 65, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1)8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 33, నిమ్మకాయలు(12) 55 నుంచి 60. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

నేడు కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 3 : కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్సీ అభిలాష తెలిపారు. కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ఉదయం 10 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే ఆయా సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి ఉంటుందని, ఆయా సర్కిళ్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శనలు

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో వరంగల్ నుంచి విచ్చేసిన వెంపటి వెంకట నారాయణ నృత్య కళాక్షేత్రం గురువులు డాక్టర్ వెంపటి శ్రావణి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. శిష్య బృందం శ్రీవిజ్ఞారాజం భజే, చంద్రచూడా శివ శంకర, శ్రీరామ చంద్ర కృపాలు, తరంగం, భో శంభో, శివ స్తుతి, అన్నమాచార్య కీర్తన, బోనాలు, బృందావన సారంగీ తిల్లాన, మంగళం అంశాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించి అలరించారు.